క్లుప్తంగా

ముస్లింలకు అండగా వైఎస్సార్‌సీపీ
జెడ్పీటీసీ శివాయాదవ్

మాచవరం: ముస్లింలకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలిచిందని జెడ్పీటీసీ జె.శివాయాదవ్ అన్నారు. రంజాన్ పండుగ పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం మత పెద్దలను కలుసుకొని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇచ్చి, విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించారని అన్నారు. నేడు తండ్రి ఆశయ సాధనలో తనయుడు జగన్‌మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు సామాజిక, రాజకీయ ప్రాధాన్యత కల్పించి ఉన్నత పదవులు కేటాయించి, ఆర్థికంగా ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడినట్లు చెప్పారు. గురజాల నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఉన్నత పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. మతోన్మాద బీజేపీతో టీడీపీ కూటమి చేతులు కలిపి ముస్లింలకు అన్యాయం చేయాలని చూస్తున్నాయని అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ముస్లింలకు అండగా ఉన్న వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్, గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నే షైదా, మండల కోఆప్షన్ మెంబర్ జానీ, వైఎస్సార్‌సీపీ నాయకులు అమరావతి బుజ్జి, పాలెం రఫీ, మీరమాబు, తదితరులు ఉన్నారు.

సీహెచ్‌సీకి కుర్చీలు అందజేత



గురజాల : సామాజిక ఆరోగ్య కేంద్రానికి గంగవరం గ్రామానికి చెందిన బూసా శ్రీనివాసరావు మంగళవారం కుర్చీలు అందించారు. గర్భిణుల కొరకు 12 కుర్చీలు, ఆపరేషన్ థియేటర్‌కు రెండు గోడ గడియారాలు అందించడం జరిగింది. వైద్యశాలలో వసతులు పెరిగాయని గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడకుండా కుర్చీలు అందించడం జరిగిందన్నారు. వస్తువులను వైద్యశాల సిబ్బందికి అందించారు.

చలివేంద్రం ప్రారంభం



సత్తెనపల్లి: వేసవి కాలంలో తాగునీటిని అందించటం అభినందనీయమని పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మద్ది వెంకటేశ్వరరావు అన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా పట్టణంలోని గాంధీచౌక్ సెంటర్లో గల వినాయకుని గుడివద్ద త్రిపురమల్లు శేషగిరిరావు ధర్మపత్ని రామతులశమ్మ చారిటబుల్ ట్రస్ట్ తరపున వారి కుమారులు మల్లేశ్వరరావు, అంబరీష్ ఆర్థిక సహకారంతో ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం నిర్వహిస్తున్న మంచి నీటి చలివేంద్రం మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘ పట్టణ అధ్యక్షుడు చిల్లంచర్ల కళ్యాణ్, ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షుడు శింగిరి మధుసూధనరావు, గోశాల అధ్యక్షుడు మాడా నాగరమేష్, చలివేంద్ర సంఘ సభ్యులు కనమర్లపూడి సుబ్బారావు, కొత్తూరి విశ్వేశ్వరరావు, చిలకల శ్రీనివాసరావు, నోముల వెంకట రమణ, దేవరపల్లి మల్లేశ్వరరావు, దేవరశెట్టి రవికుమార్, తొమ్మండ్రు సత్యనారాయణ, కాపుగంటి సాయి సుమంత్, జవ్వాజి రవి, కొత్త లక్ష్మయ్య, దేవతి సుబ్బారావు, డి.శ్రీనివాసరావు, వాసవి క్లబ్ సభ్యులు కొప్పురావూరి కాశీ, పాల్గొన్నారు.

పేద ముస్లింలకు రంజాన్ తోఫా

పెదకూరపాడు(అమరావతి): స్థానిక కిరోసిన్ షేక్ మీరస గారి కుమారుడు షేక్ అహ్మద్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకుని 50 ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. పేద ముస్లిం కుటుంబాల వారు సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవడానికి నిత్యావసర సరుకులతో కూడిన రంజాన్ తోఫా జకాత్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అహ్మద్, మాజీ అంజుమాన్ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ షరీఫ్, నాయబ్ ముస్తఫా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

అనూహ్య స్పందన... అపూర్వ ఆదరణ

- అభివృద్ధే తారకమంత్రంగా ప్రచారంలోకి
- ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి



ఎన్నికల ప్రచారంలో ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి

గురజాల : నియోజకవర్గంలో ఫ్యాన్ జోరు ఊపందుకుంది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. అయిదేళ్ల వ్యవధిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికి వివరిస్తున్నారు. అటు ప్రజల నుంచి సైతం కాసుకు అనూహ్య స్పందన, అపూర్వ ఆదరణ లభిస్తోంది. దీంతో సీఎంగా జగనన్నను, ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరుతూ.. కాసు మహేష్ రెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

వారి మనసుల్లో చెరగని ముద్ర

2014-2019 మార్చి మధ్య గురజాల నియోజకవర్గం పట్ల ఆనాటి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య వైఖరి కనబరిచింది. కాసు మహేష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక నియోజకవర్గ ముఖచిత్రమే మారిపోయింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ వర్గాలు నివసించే కాలనీల్లో మౌలిక వసతుల కల్పన ముమ్మరమైంది. దీంతో ఇక్కడి ప్రజల మనసుల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారు. వారంతా మహేష్ రెడ్డికి గ్రామ గ్రామాన ఆత్మీయ స్వాగతం పలుకుతూ.. నీరాజనాలందిస్తున్నారు. మేళతాళాలతో భారీ ఊరేగింపుగా ఎదురొచ్చి తమ గ్రామాల్లోకి కాసును ఆహ్వానిస్తున్నారు.

సామాజిక భవనాలకు పెద్దపీట

కాసు మహేష్ రెడ్డి సామాజికవర్గాల వారీ అన్ని వర్గాలకు పెద్దపీట వేశారు. వారిలో ఐకమత్యం కోసం కృషి చేశారు. సామాజిక భవనాల రూపంలో వారిని ఒకేచోట చేర్చేలా చొరవచూపారు. ఇందుకోసం నియోజకవర్గ వ్యాప్తంగా ఈ ఐదేళ్లలో 66 సామాజిక భవనాల నిర్మాణం చేపట్టారు. ఇందుకోసం రూ.7.50 కోట్లు కేటాయించారు. దాచేపల్లిలో రూ.60 లక్షలతో శీతల షాదీఖానా కట్టించారు. గురజాలలో మరో షాదీఖానా ఆధునీకరణకు రూ.20 లక్షలు వెచ్చించారు. మండలాల వారీ చూస్తే.. పిడుగురాళ్లలో 22, దాచేపల్లి 15, మాచవరం 15, గురజాలలో 14 చొప్పున సామాజిక భవనాల నిర్మాణం జరిగింది.

ప్రచారం సాగుతోందిలా

గురజాల మండలం మాడుగుల నుంచి ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్‌తో కాసు జతకట్టి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మాడుగుల, సమాధానంపేట, గొట్టిముక్కల, దైద, తేలుకుట్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మాచవరం మండలంలో కొత్త గణేశునిపాడు, మోర్జంపాడు, తురకపాలెం, పిన్నెల్లిలో ఇంటింటా తిరిగారు. అలాగే దాచేపల్లి, పిడుగురాళ్ల మండలాల్లోనూ ప్రచారం ఊపందుకుంటోంది. కుల సంఘాలతో సమీక్షలు నిర్వహించారు. సమస్యలపై స్థానికులతో చర్చించి పరిష్కారం చూపేలా చొరవ కనబరుస్తున్నారు. దీర్ఘకాలికమైతే వాటిని నెరవేరుస్తామంటూ హామీ ఇస్తున్నారు. అవ్వాతాతలు, అక్క చెల్లెమ్మలతో పాటు అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, అందరి మన్ననలు పొందుతూ ప్రచారంలో ముందుకు సాగుతున్నారు.

ఎవర్ గ్రీన్ సీఎం జగనే...

గురజాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి ప్రచార పర్వం తారస్థాయికి చేరింది. జగనన్న హయాంలో తమకు ఎంతో మేలు జరిగిందని ప్రజలు కాసుకు సమాధానమిస్తుండటంతో విజయానికి బాటలు వేసుకుంటూ అడుగులు వేస్తున్నారు. మాకు జగనన్నే ఎవర్ గ్రీన్ సీఎం అంటూ ప్రజలు ముక్తకంఠంతో సమాధానమిస్తుండటంతో అటు ప్రతిపక్షాలు డోలాయమానంలో పడ్డాయి. ప్రచారానికి వెళ్లిన చోట ఆడపడుచులు కాసుకు హారతులిచ్చి, నీరాజనం పలుకుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పల్లె పల్లెలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం కళ్ల ముందు కనిపిస్తున్నాయి. అర్హులైన వారి ఇంటికే నేరుగా పథకాలు చేరి ఏమేర మేలు జరిగిందో ప్రజలే ముందుకొచ్చి వివరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన కేశానుపల్లి రజకులతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి గురజాల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని చూసి టీడీపీ నుంచి భారీ సంఖ్యలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో దాచేపల్లి మండలం కేశానుపల్లి గ్రామానికి చెందిన రజక సంఘం నాయకులు మందపాటి రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాసు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాసు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రజక సంఘం అధ్యక్షులు భీమవరపు కోటేశ్వరరావు, పొట్టసిరి నాగేశ్వరరావు, పంప లింగయ్య, వెంకటేష్, ఎడారి లింగయ్య, సాంబశివరావు, పొట్టసిరి చిన్న అమరయ్య, సత్యనారాయణ, గరికపాటి పవన్, షేక్ ఉమర్, సైదులు, వెంకటేశ్వర్లు, కోయా శంకర్‌తోపాటు పలువురు ఉన్నారు.

ఇరికేపల్లి నుంచి 10 కుటుంబాలు చేరిక...

దాచేపల్లి నగర్ పంచాయతీలో ఇరికేపల్లి నుంచి పది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో మంగళవారం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సమక్షంలో చేరాయి. పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇరికేపల్లి నుంచి టీడీపీకి చెందిన 10 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాసు వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాచేపల్లి, ఇరికేపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన ఇరికేపల్లి వాసులతో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

కోటి ఆశలతో కొత్త వసంతానికి స్వాగతం

పలు ఆలయాల్లో పంచాంగ శ్రవణం



పిన్నెల్లి శివాలయం వద్ద పంచాంగ శ్రవణం



పిడుగురాళ్ల పట్టణంలోని పలు రకాల పండ్లతో ముస్తాబైన వాసవి అమ్మవారు

పిడుగురాళ్ల: శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో భక్తులు విశేషంగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పండుగ పురస్కరించుకొని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని పలురకాల పండ్లతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే సాయంత్రం ఆర్యవైశ్య మహిళలచే కోలాట కార్యక్రమం నిర్వహించారు. బెల్లంకొండ సిద్ధాంతి ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. పట్టణంలోని శివాలయం, నాగులగుడి దేవస్థానం, కనకదుర్గమ్మ, గంగమ్మతల్లి, వెంకటేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం, భోళా శంకర్‌స్వామి దేవాలయాలలో ఉగాది పురస్కరించుకొని భక్తులు విశేషంగా పూజలు నిర్వహించారు.

దాచేపల్లిలో ఉగాది వేడుకలు

దాచేపల్లి : ఉగాది పండుగ వేడుకలు మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరిగాయి. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా స్థానిక రామాలయం, రంగనాయక స్వామి దేవాలయాల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఉగాది పచ్చడి చేసి పంపిణీ చేశారు. స్థానిక రామాలయంలో అర్చకులు కొసూరి రవికుమార్ పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కొప్పుల సాంబయ్య, పార్టీ మాజీ పట్టణ కన్వీనర్ మునగా పున్నారావు, ఎంపీపీ కటకం జయశ్రీ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ, మాజీ సర్పంచ్‌లు మందపాటి రమేష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతలలో...

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలలో మంగళవారం ఉగాది పండుగ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో విశ్రాంత ఉపాధ్యాయుడు సాగి విశ్వేశ్వర శాస్త్రి, సుబ్బన్నతోట కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వేదపండితులు జిగురు చంద్రశేఖర శర్మ పంచాంగ పఠనం చేశారు. యుగాలకు ఆది ఉగాది అని ఇది తెలుగు ప్రజల ఇంట తొలి పండుగగా కొత్త ఆశలతో తమ తమ పనులను ప్రారంభిస్తారన్నారు. ఉగాది పండుగను తెలుగు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని క్రోధి నామ సంవత్సరం అనగా క్రోధం అంటే కోపం.. శత్రుత్వం అని అర్థం అని పండితులు వివరించారు. స్థానిక వేంకటేశ్వరస్వామి కాలనీలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో, చౌడేశ్వరి అమ్మవారు, పాలువాయి జంక్షన్‌లోని కనకదర్గ అమ్మవారి ఆలయంతోపాటు వివిధ గ్రామాలలోని ఆలయాలలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి పంచాంగ పఠనం చేశారు. వాసవి అమ్మవారి దేవస్థానం చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, వేంకటేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షులు నాళం పెదబాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పూజల రామయ్య, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా క్రోధి నామ సంవత్సర ఉగాది

దుర్గి: తెలుగు ప్రజలు, రైతులు, వ్యాపారులు కొత్త ఆశల వైపు పరుగు తీస్తూ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రకృతిని పులకరింప చేసే చైత్రమాస ఆగమనంతో వేప పూతల చేదు దనం, మామిడి వగరులతో తీపి, చేదు, కారం, పులుపుల మిశ్రమ రుచులతో ఉగాది పచ్చడి వలే గెలుపు ఓటముల సమూహంతో కోటి కలలు కంటూ ప్రజలు నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు. మండలంలోని నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయంలో పండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. దుర్గి, అడిగొప్పల, ధర్మవరం, ముటుకూరు, కంచరగుంట, ఆత్మకూరు పోలేపల్లి గ్రామాలలో దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయాలలో క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణం నిర్వహించారు. పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిలు మండల ప్రజానీకానికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోవు ఎన్నికల్లో రెండోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకునేందుకు మద్దతుగా నిలిచి నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ప్రజలకు ప్రభుత్వ విప్ పీఆర్కే పిలుపునిచ్చారు. యువతీ, యువకులు, మహిళలు నూతన వస్త్రాలు ధరించి తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా తమ సంస్కృతిని చాటారు. రైతులు తమ ఎడ్లను పూజించి తొలిసారిగా తమ పొలాలలో ఏరువాకను సాగి మంచి వర్షాలు కురిసి పాడి పంటలతో గ్రామాలు సస్యశ్యామలంగా నిలవాలని ఆకాంక్షించారు.

మాచవరంలో...

మాచవరం: శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాడి పంటలు, సుఖ, సౌభాగ్యాలతో చల్లగా దీవించాలని దేవుడిని వేడుకున్నారు. రైతులు ఎద్దులను, అరకలను ప్రత్యేకంగా అలంకరించి ఏరువాక కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన దేవాలయాల వద్ద ఆలయ పూజారులు, పండితులు శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని చదివి వినిపించారు.

గురజాలలో ఉగాది వేడుకలు



గురజాలలో పంచాంగ శ్రవణం

గురజాల : తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ సంబరాలు నియోజకవర్గంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉగాది పురస్కరించుకుని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు సంప్రదాయబద్ధంగా దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకరికి ఒకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాయంత్రం పట్టణంలోని సీతారామాలయంలో అర్చకుడు పిన్నెల్లి వెంకట సుబ్రమణ్యం పంచాంగ పఠనం చేశారు. రైతులు, వ్యాపారస్తులు తదితరులు దేవాలయానికి వచ్చి వారి వారి భవిష్యత్ గురించి తెలుసుకున్నారు. దేవాలయాల్లో షడ్రుచుల ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కందుల సాంబశివరావు, శరమాళ్ల శ్రీనివాసరావు తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీ పట్టణ పార్టీ కార్యాలయం ప్రారంభం



కారెంపూడి: స్థానిక మాచర్ల రోడ్డులో పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అక్బర్‌కు చెందిన భవనంలో వైఎస్సార్‌సీపీ పట్టణ పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ఉగాది పర్వదినం నాడు ప్రారంభించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ విజయానికి అవసరమైన సమావేశాలు ఇతరత్రా ప్రచార కార్యక్రమాలు నిర్వహించుకోడానికి వీలుగా పార్టీ కార్యాలయం పట్టణ పార్టీ ఏర్పాటు చేసింది. వైఎస్సార్‌సీపీ మండల పార్టీ నాయకులు బొమ్మిన అల్లయ్య, జెడ్పీటీసీ షేక్ షఫీ, రమావతు తేజానాయక్, కొమ్ము చంద్రశేఖర్, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్‌లు కార్యాలయాన్ని ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమ్మిరెడ్డి ఎర్రగురవారెడ్డి, షేక్ ఆరీఫ్, వేముల లింగయ్య, అంతరగడ్డ ఏసోబు, పలిశెట్టి కోటేశ్వరరావు, కొమెర పిచ్చెయ్య, బొంకూరి నాగేశ్వరరావు, కరాలపాటి సుబ్బారావు, నూరె అంకారావు, గుండా శ్రీనివాసరావు, నూరె సుబ్రమణ్యం, చల్లా ప్రసాద్, చింతల శ్రీను, కిల్లా కాశి, షేక్ మీరా, కాలె రాంబాబు, మర్రి శేషయ్య, జొన్నలగడ్డ శ్రీను, యాసిన్, అంజి పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం



రాజుపాలెం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉగాది పండుగ పురస్కరించుకుని 2024-25 ఏడాదికి ఉపాధి పనులు మంగళవారం ప్రారంభించారు. బ్రాహ్మణపల్లిలో ఏపీవో సీహెచ్ వెంకటేశ్వర్లు ఉపాధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ సగటు వేతనం రూ.272 నుంచి రూ.300లకు పెంచడం జరిగిందని ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయాన్నే పనులు ప్రారంభించాలని కూలీలకు సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ అల్లాభక్షి, ఏ నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపుకు కృషి చేస్తాం



పొందుగలలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు

దాచేపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కష్టపడి పనిచేయాలని సర్పంచ్ షేక్ ఇమామ్‌వలి అన్నారు. పొందుగల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నూతన కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇమామ్‌వలి మాట్లాడుతూ..కార్యకర్తలు, నాయకులు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు వివరించాలని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి సీఎంగా, కాసు మహేష్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తండా అబ్దుల్‌సత్తార్, మాజీ సర్పంచ్ తండా బుడేసా, నాయకులు ఆవుల సైదులు, తండా అజీజ్, ముడి విక్టర్‌పాల్, గంధం నాగేశ్వరరావు, బొజ్జా ఆదినారాయణ పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

సత్తెనపల్లి: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి, సలహాలు, సూచనలు అందించేందుకు ఈ నెల 10న పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జి.ఎస్.వి.వి.కుమార్ మంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 11.00 గంటల నుంచి 12.00 వరకు జరుగుతుందన్నారు. ప్రయాణికుల సమస్యలు, సేవలకు 9959225429కు తెలియజేయాలన్నారు.

మేమంతా సిద్ధం సభకు తరలిరండి

దాచేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే మేమంతా సిద్ధం సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీగా తరలిరావాలని వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు షేక్ సుభానీ, కోట కృష్ణ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. పిడుగురాళ్ల సమీపంలోని అయ్యప్పనగర్ వద్ద జరిగే ఈ సభలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలిపారు.



వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పని చేయండి

పార్టీ మండల ఎలక్షన్ ఇన్‌చార్జి సాంబిరెడ్డి



సమావేశంలో పాల్గొన్న నాయకులతో సాంబిరెడ్డి

కారెంపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గడపకు చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ప్రతి కార్యకర్త వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ కారెంపూడి మండల ఎలక్షన్ ఇన్‌చార్జి దొర్నాల సాంబిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక శ్రీనివాస పద్మావతి కల్యాణ మండపంలో మంగళవారం సాయంత్రం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. నాయకులు, కార్యకర్తలు అంతా కూడా మేము జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధమంటూ నినదించారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరాన్ని సాంబిరెడ్డి వివరించారు. మరోసారి వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, మేకల శ్రీనివాస రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, మేకల శ్రీనివాసరెడ్డి, జక్కిరెడ్డి నాగిరెడ్డి, నూరె శ్రీనివాసరావు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరంపై పోలీసుల దాడి

సత్తెనపల్లి: కోడి పందేలు ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు సత్తెనపల్లి రూరల్ సీఐ ఎం.రాజేష్ కుమార్ నేతృత్వంలో పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. సత్తెనపల్లి మండలం బృగుబండ శివారులో కోడి పందేలు వేస్తున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి ఏడు సెల్‌ఫోన్‌లు, 22 ద్విచక్ర వాహనాలు, రూ.6,230 నగదు స్వాధీన పరుచుకున్నారు. దాడుల్లో సత్తెనపల్లి రూరల్ ఏఎస్ఐ కరీముల్లా ఉన్నారు.

